నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023

KAMAREDDY

పేజీలు : 12
PAGES


# బీసీలకు రిక్తహస్తం

వివరాలు 3లో

- వెనుకబడిన వర్గాలకు మరోసారి 'చేయి'చ్చిన కాంగ్రెస్
- నిజామాబాద్ జిల్లాలో ఒక్క సీటూ ఇవ్వని హస్తం పార్టీ
- లోక్‌సభ పరిధిలో అన్నిచోట్లా అగ్రవర్ణాలకే చోటు
- నిజామాబాద్ అర్బన్‌పై ఎటూ తేల్చకుండా జాప్యం
- సామాజిక న్యాయం పాటిస్తున్న బీఆర్ఎస్



కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరోసారి రిక్త'హస్తమే' చూపింది. వెనుకబడిన వర్గాలను ఎప్పుడూ చిన్నచూపు చూసే కాంగ్రెస్ పార్టీ.. టికెట్ల కేటాయింపులోనూ మళ్లీ తన బీసీ వ్యతిరేక వైఖరిని చాటుకున్నది. నిజామాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు గాను ఆరుచోట్ల అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్.. అందులో ఒక్కటంటే ఒక్కటి కూడా బీసీలకు కేటాయించక పోవడం విమర్శలకు తావిచ్చింది. ఇక మిగిలిన నిజామాబాద్ అర్బన్‌లోనూ బీసీలకు అవకాశం కల్పిస్తుందా.. లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. లోక్‌సభ పరిధిలో కనీసం రెండు స్థానాలైనా బీసీలకు టికెట్లు ఇవ్వాలని నియమం పెట్టుకున్న కాంగ్రెస్.. దానికీ కట్టుబడక పోవడంపై బీసీ వర్గాలు మండిపడుతున్నాయి.

– నిజామాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



హైదరాబాద్‌లో కామారెడ్డి రైతు జేఏసీ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్. పక్కన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, నిట్టు వేణుగోపాల్

# మాస్టర్‌ప్లాన్ రద్దు

## మంత్రి కేటీ రామారావు

- గతంలోనే ప్రభుత్వం ప్రకటించిందన్న కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌తో కామారెడ్డి రైతు జేఏసీ భేటీ
- రైతు సంక్షేమమే మా ప్రభుత్వ విధానం
- అన్నదాతలకు నష్టం జరుగనివ్వమని కేటీఆర్ ప్రకటన
- పాత మాస్టర్‌ప్లాన్ ప్రకారమే నడుచుకుంటామని స్పష్టీకరణ
- రైతులపై కేసులు ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటామని హామీ
- కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన రైతు జేఏసీ ప్రతినిధులు

రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ విధానామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రైతుల అభిప్రాయాల మేరకు కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం గతంలోనే ప్రకటించిందని గుర్తు చేశారు. కామారెడ్డి రైతు జేఏసీ ప్రతినిధులు శనివారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిశారు. పాత మాస్టర్‌ప్లాన్ అమలులో ఉంటుందని మంత్రి వారికి స్పష్టం చేశారు. అలాగే, నిరసనల సందర్భంగా రైతులపై నమోదైన కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటామని రామారావు హామీ ఇవ్వడంతో అన్నదాతలు ధన్యవాదాలు తెలిపారు.

– నిజామాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 8లో

# కాంగ్రెస్‌ను వెంటాడి ఓడిస్తా..

## ఎల్లారెడ్డిలో వడ్డేపల్లి శపథం..

- కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో కన్నీరుమున్నీరైన సుభాష్‌రెడ్డి
- కాంగ్రెస్ లాబీయింగ్ పార్టీగా మారిందని మండిపాటు
- అనుచరులను కాపాడుకోలేని వాడు పీసీసీ అధ్యక్షుడా..?
- మదన్‌మోహన్ నాన్‌లోకల్..
- రెబల్‌గా పోటీ చేసి ఓడిస్తానన్న సుభాష్‌రెడ్డి
- కాంగ్రెస్ జెండాలు దహనం చేసిన అనుచరులు

వివరాలు 3 లో...



కార్యకర్తల సమావేశంలో బోరుమంటున్న సుభాష్‌రెడ్డి

# కమ్మ కులస్తులు నా కుటుంబ సభ్యులు

- వారితో 30 ఏండ్ల అనుబంధం
- నన్ను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు
- చంద్రబాబు అరెస్టు దుర్మార్గం
- కమ్మ ఆత్మీయ సమ్మేళనంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

-మధ్యపేజీల్లో..



కమ్మ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం




# కామారెడ్డిలో కారు జైత్రయాత్ర

- 8లో

విప్ గంపగోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు